## సజావుగా స్క్రూట్నీ

**●పాలమూరు, పేట జిల్లాల్లో నామపత్రాల పరిశీలన**

**●12 నామినేషన్ల తిరస్కరణ**

నారాయణపేట, నవంబర్ 13: నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం నామినేషన్ల పరిశీలించి 3 నామినేషన్లను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి రాంచందర్‌రావు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 10 నామినేషన్లు వచ్చాయన్నారు. నామినేషన్ల పరిశీలనలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ముగ్గురి నామినేషన్లు తిరస్కరించినట్లు తెలిపారు. మిగిలిన ఏడు మంది నామినేషన్లు ఆమోదించినట్లు ఆయన తెలిపారు.

**మక్తల్‌లో...**

మక్తల్ టౌన్/ మక్తల్ అర్బన్, నవంబర్ 13: మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 15 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ముగ్గురు అభ్యర్థులు సరైన పత్రాలు అందజేయకపోవడంతో వారి నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు 15వ తేదీ వరకు సమయం ఉందని తెలిపారు

**మహబూబ్‌నగర్‌లో..**

మహబూబ్‌నగర్, నవంబర్13 : మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో 3 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాని రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 19 మంది ఉన్నారని తెలిపారు.

**జడ్చర్లలో..**

జడ్చర్లటౌన్, నవంబర్13 : జడ్చర్ల నియోజకవర్గ అసెంబ్లీ స్థానం కోసం అభ్యర్థులు దాఖాలు చేసిన నామినేషన్లను సోమవారం రిటర్నింగ్ అధికారి ఎస్. మోహన్‌రావు సమక్షంలో నామినేషన్లను పరిశీలించారు. మొత్తం 20 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒక అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

**దేవరకద్రలో..**

దేవరకద్ర, నవంబర్ 13: దేవరకద్ర అసెంబ్లీ స్థానానికి మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు. సోమవారం నిర్వహించిన నామినేషన్లను పరిశీలనలో ఇద్దరు అభ్యర్థు నామినేషన్లు తిరస్కరించినట్లు తెలిపారు.

## చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి

నారాయణపేట, నవంబర్ 13: చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి అని ఎస్పీ యోగష్ గౌతమ్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎస్పీ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి మిఠాయిలు పంపిణీ చేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరు సంతోష వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

# అభివృద్ధిని చూసి చేరికలు

- **ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి**
- **బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు**



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 13: సీఎం కేసీఆర్ నేతృత్వంలో గత 9 ఏండ్లుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పేట మండలంలోని జాజాపూర్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మరికల్ మండలం తీలేర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ లక్ష్మిదేవమ్మ, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ శెట్టిలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథ కం అందిందన్నారు. ప్రజలు ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోరాదన్నారు. బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీని మరోసారి గెలిపిస్తాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను క్షేత్రస్థాయిలో గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

కోయిలకొండ, నవంబర్ 13: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ పాత రోజులొచ్చి కరెంట్ కష్టాలు తప్పవని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపూర్, మల్కాపూర్, రాజునాయక్‌తండా, లింగుపల్లి, తిర్మలంపల్లి, చంద్రాసుపల్లి గ్రామాల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని, 24 గంటలు అవసరం లేదని అంటున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలనలో కరెంట్ కష్టాలు లేవని ట్రాన్స్‌ఫార్మర్లు, బోరు మోటర్లు కాలిపోయే పరిస్థితి లేదన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే



కోయిలకొండ మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి

రెండు రోజుల పాటు రైతులు అష్టకష్టాలు పడ్డారని, కాంగ్రెస్ నాయకులు మరల ఆ పరస్థితి తీసుక రావడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. నేడు తెలంగాణలో సాగును పండుగ చేసిన ఘన త సీఎం కేసీఆర్‌దేనని, రైతులు పండించిన వాన కాలం పంటను నేడు రైతుల వద్దకే వచ్చి కొంటున్నారని తెలిపారు. కోయిలకొండ మండలంలో ప్రతి ఏకరాకు సాగునీరు అందించి తీరుతాన్నరు. మండలంలోని రెండు వాగుల్లో ఎల్లప్పుడు నీరు ఉండె కాలం వస్తుం దన్నారు. కాంగ్రెస్ గాలి హామీలు ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని ఢిల్లీ పాలనను తెలంగాణ ప్రజలు విశ్వసించరన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించానని కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని మల్కాపూర్, రాజునాయక్‌తండా, అభంగపట్నం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు చెందిన 200 మంది యువకులు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పేట నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్. రవీందర్‌రెడ్డి, ఎంపీపీ శశికళా, జెడ్పీటీసీ విజయ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీ.కృష్ణయ్య నా యకులు రవికిరణ్‌రెడ్డి, నారాయణయాదవ్, రాజేంద ర్‌రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, హోబ్యానాయక్, తులసీరాం, బీమ య్య, వేణు, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మరికల్, నవంబర్ 13: మండలంలో ఎలింగడ్ల, తీలేరు, పెద్దచింతకుంట, మరికల్, ఇబ్రహీంపట్నం, రాకొండ, పుసల్‌పాడ్, మాధ్వార్ గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య మట్లాడుతూ పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, తీలేరు సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, నాయకులు గాదం మల్లేశ్, రామస్వామి, రాజులయ్య, ఆంజనేయులు, ప్రకాశ్, హచ్‌శ్రీనివాసులు, ఎల్. రాములు, మల్లేశ్, యుత్ అధ్యక్షుడు రాజేశ్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాయుడు, సవరన్న, నర్సింహారెడ్డి, తిమ్మయ్యగౌడ్, చేన్నకేశవులు గౌడ్, రామన్‌గౌడ్, విష్ణుకాంత్‌రెడ్డి, సత్యారెడ్డి, గూప నర్సింహులు పాల్గొన్నారు.

**ధన్వాడలో..**

ధన్వాడ, నవంబర్ 13: మండలంలోని కిష్టాపూర్, కొండాపూర్ గ్రామాల్లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వాహిద్ సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికోసం పాటు పడుతున్న ఎస్.ఆర్‌రెడ్డికి ప్రతి పల్లెలో ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. అలాగే మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండి బాలరాజ్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాసులు, భగవంత్‌రెడ్డి, చంద్రశేఖర్, శంకర్, సునిల్‌రెడ్డి, పూజారి వెంకటస్వామి, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**దామరగిద్దలో..**

దామరగిద్ద, నవంబర్ 13: మండంలోని గడిమున్‌కనపల్లి, బాపన్‌పల్లి, మద్దెలబీడు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడిమున్‌కన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ జి సుభాష్, మాజీ స ర్పంచ్ మొగులప్ప, మండల కేంద్రంలో గ్యాంగ్ హన్మంతు , ఎంబి హన్మంతు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేట మండలంలో..**

నారాయణపేటరూరల్, నవంబర్13: పేట మండలంలోని శేర్నపల్లి, కోటకొండ, సింగారం, బండగొండ, ఊటకుంటతండా, భైరంకొండ, చిన్నజట్రం, జిలాల్‌పూర్, అంత్వార్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి,ప్రభుత్వం చేపట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకు లు గుండప్ప, వెంకట్‌నాయక్, కిష్టప్ప,రాజేష్‌గౌడ్ ,విశ్వనాథ్,చెన్నారెడ్డి పాల్గొన్నారు.



మరికల్ మండలంలో..



ధన్వాడలో..

**కోయిలకొండలో..**

కోయిలకొండ నవంబర్ 13: మండలంలోని పారుపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారనితెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణయ్య నాయకులు ఆశన్నగౌడ్, రాములు, సంజీవ, వెంకటయ్య, సత్తయ్య, శివగౌడ్, రామకృష్ణ ,రాజు,కేశవులు పాల్గొన్నారు.

## పటాకుల దుకాణంలో ప్రమాదం

**రూ.3 లక్షల ఆస్తి నష్టం**

కొత్తకోట, నవంబర్ 13 : పటాకుల దుకాణంలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని పాత జూనియర్ కళాశాల ఆవరణలో ఏడు పటాకుల దుకాణాలను ఏర్పాటు చేశారు. అందులోని రాఘవేందర్ దుకాణం వద్దకు ఓ బాలుడు పటాకులు కొనుగోలు చేసేందుకు వచ్చాడు. పటాకులు ఎలా కాల్చాలో చూపించాలని దుకాణ యజమానిని కోరాడు. బాణాలను కాలుస్తుండగా.. అందులో ఒకటి వచ్చి దుకాణంలో పడింది. దీంతో షాపులోని బాణాలకు ఒక్కసారిగా నిప్పంటుకున్నది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే దుకాణమంతా కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న ఫైర్‌ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో సుమారుగా రూ.3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, శ్రీనూజీ, రవీందర్‌రెడ్డి అక్కడకు చేరుకొని పక్కనే ఉన్న పటాకుల దుకాణాలను తొలగించారు.

## కోళ్ల పందెంరాయుళ్ల అరెస్ట్

మరికల్, నవంబర్ 13 : మండలంలోని పూసల్‌పాడ్ గ్రామంలో ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించి కోళ్ల పందెంరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు పూసల్‌పాడ్ గ్రామంలో కోళ్లపందాలు నిర్వహిస్తున్నట్లు పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి కోళ్ల పందాలు నిర్వహిస్తున్న రమేశ్‌తో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసి ఏడు కోళ్లను, రూ.1500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.